**Press Release**

**Dt: 03.10.2026**

## Dy. CM, Ministers Travel with Common Metro-RTC Pass

## Pass will be integrated with additional public transport facilities : Deputy Chief Minister

To further popularize the newly launched Metro-RTC common pass facility, Deputy Chief Minister Sri Mallu Bhatti Vikramarka along with several ministers traveled today using the pass. They purchased the pass and boarded the Metro Rail from Begumpet to Jubilee Hills Check Post station. From there, using the same pass, the ministers and public representatives continued their journey by TGSRTC bus up to Dr. B.R. Ambedkar Secretariat.During the trip, the Deputy Chief Minister and ministers interacted with passengers at metro stations to gather their views on public transport and metro services. Sri Bhatti Vikramarka noted that the introduction of daily and monthly common passes has received positive public response. He added that in the future, this facility would be integrated with autos and other public transport systems, ensuring citizens can reach their destinations more conveniently.Transport Minister Sri Ponnam Prabhakar emphasized that the common pass allows seamless travel across the city without any hassle. He assured that the service will be expanded further in the coming days and announced that pass fares will be reviewed based on public opinion. Labour and Employment Minister Sri Gaddam Vivek Venkataswamy and Minority Welfare Minister Sri Mohammad Azharuddin also spoke. The event was attended by MP Sri Chamala Kiran Kumar Reddy, MLAs Sri Naveen Yadav and Sri Ganesh, Special Chief Secretary (TR&B) Sri Vikas Raj, Government Advisor (Urban Transport, Metro) Sri NVS Reddy, Hyderabad Metro Rail MD Sri Sarfaraz Ahmed, Additional MD Sri B. Ajith Reddy, TGSRTC MD Sri Y. Nagireddy, L&T Metro Rail COO Sudhir Chiplunkar, and other senior officials.

<<>>

పత్రికాప్రకటన

**Dt: 03.10.2026**

**కామన్ పాస్ తో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులు**

**భవిష్యత్ లో మరిన్ని ప్రజారవాణా సదుపాయాలతో అనుసంధానిస్తామని వెల్లడి**

నిన్న లాంఛనంగా ప్రారంభమైన మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్ సౌలభ్యాన్ని ప్రజలకు మరింత చేరువకు తేవడానికి నేడు ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు హైదరాబాద్ లోని మెట్రో రైల్ లో ప్రయాణం చేసారు. పాస్ ని కొనుగోలు చేసి బేగంపేట్ నుండి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైల్ లో ప్రయాణం చేసారు. అక్కడి నుండి అదే పాస్ ని ఉపయోగించి మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసారు. మెట్రో స్టేషన్లలో ఉన్న ప్రయాణీకులతో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడి వారి నగరంలో ప్రజా రవాణా, మెట్రో ప్రయాణం పై స్పందనను తెలుసుకున్నారు. మెట్రో–ఆర్టీసీ రోజువారీ, నెలవారీ ఉమ్మడి పాస్ ని ప్రవేశపెట్టడంపై ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క అన్నారు. ఈ సౌలభ్యాన్ని భవిష్యత్ లో ఆటోలు, ఇతర ప్రజారవాణా వ్యవస్థలతో అనుసంధానిస్తామని ఆయన వెల్లడించారు. ప్రజలు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకోవాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఒకే పాస్ వినియోగించి నగరంలో సునాయసంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని రవాణా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంకా ఈ సేవలను రానున్న రోజుల్లో విస్తరించనున్నట్టు ఆయన చెప్పారు. పాస్ ధరలను ప్రజల అభిప్రాయం మేరకు పునఃసమీక్షిస్తామని రవాణా మంత్రి వెల్లడించారు. కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అజారుద్దీన్, కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు శ్రీ నవీన్ యాదవ్, శ్రీ గణేష్ తో పాటు టీఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు(అర్బన్ ట్రాన్స్పోర్ట్, మెట్రో) శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.అజిత్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ ఎండీ శ్రీ వై. నాగిరెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ సిఓఓ సుధీర్ చిప్లున్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

<<>>


L&T Metro Rail

